సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 28 మార్చి 2024
పేజీలు : 10

## ఓటు ఎంతో విలువైంది : కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. మిగతా 3లో

### మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశంపై

# అవగాహన కలిగి ఉండాలి

**- ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశం**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27) : ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, రీపోలింగ్‌కు అస్కారం లేకుండా సజావుగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అధ్యక్షతన జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేప్పుడు వారి సందేహాలను నివృత్తి చేయాలనీ, అందుకు ముందుగా తాము తీసుకుంటున్న శిక్షణలోని ప్రతి అంశంపై పట్టు కలిగి ఉండాలన్నారు. రీపోలింగ్ కు అస్కారం లేకుండా విధులు నిర్వహించాలని, మీరందరూ మీమీ స్థాయిలో బాధ్యతతో పని చేయాలని తెలిపారు. శిక్షణ ద్వారా అవగాహన చేసుకున్న ప్రక్రియను ఎన్నికల వీధులలో పూర్తి స్థాయిలో వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు ఏ విధంగా బోధన చేస్తారో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు కూడా వివరించాలని అన్నారు. మిగతా 2లో



### తెలంగాణ హైకోర్టు నిర్మాణానికి...

# 100 ఎకరాల భూమి

- భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన సుప్రీంకోర్టు సీజే ధనంజయ
- కార్యక్రమానికి హాజరైన వై.చంద్రచూడ్, అలోక్ అరాధే



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27) : తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి బుధవారం నాడు అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై.చంద్రచూడ్,హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో పాటు సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో కలిసి హాజరై భూమి పూజ చేసారు. అనంతరం 32 ఈ సేవా కేంద్రాలను వర్చువల్ కార్యక్రమము ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జస్టిస్ చంద్ర చూడు మాట్లాడుతూ... మిగతా 2లో

## ఎన్నికల కోసం ప్రత్యేక టోల్-ఫ్రీ నంబర్

- జిల్లా ప్రజలు ఫిర్యాదులు ఉంటే సంప్రదించగలరు
-టోల్ ఫ్రీ - నెంబర్: 1800 425 2050
-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 27)ః లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్లో ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్, ఏర్పాటు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ - ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ఇరవై నాలుగు గంటలు పని చేసే విధంగా ప్రత్యేకంగా టోల్ - ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బు తరలింపులు, ఇతర ప్రలోభాలకు గురి చేసినట్లు ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందచేయాలని, అందుకు సంబంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

# పొగతో ఉక్కిరి బిక్కిరి

- పంట పొలాల్లో పారుతున్న కలుషిత నీరు
- విషపూరితంగా మారుతున్న ఆహార పదార్థాలు
- ప్రమాణాలు పాటించకుండా దర్జాగా కొనసాగుతున్న కంపెనీ వైనం
- అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణమా..?



దారూర్, మేజర్ న్యూస్ (మార్చి 27)ః మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ గ్రామ పంచాయతీలో షర్వి టెక్స్ టైల్స్ పేరుతో వెలసిన కంపెనీ నుండి విషపూరితమైన పొగ వెలువడడంతో స్థానిక ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ప్రజారోగ్యం పై ప్రభావం పడే అవకాశాలున్న అధికారులు కంపెనీ వైపు వెళ్లి చూడడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇదే కాకుండా కంపెనీ నుండి వస్త్రాలకు వాడే రసాయన పదార్థాలు వ్యర్థాలుగా బయటకు వెలువడి కాలువ లోంచి పంట పొలాలలోకి వెళ్లడంతో పంట పొలాలు నాషనం అవుతున్నాయి. కొందరు రైతులు కంపెనీ వ్యర్థపు నీటితో పంటలు పండించడంతో ఆ పంటలు విషపూరితంగా మారే అవకాశం ఉందని, ఆ ఆహారాన్ని తింటే విషపూరితంగా మారి ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతుంది. మిగతా 3లో

# ప్రభుత్వ భూములకు సర్వే కోసం సర్వేయర్ కరువు

- బిల్డర్ చెప్పుచేతల్లో రెవిన్యూ శాఖ
- చెరువుల్లో కూడా ఎన్ఓసి ఇస్తాం
- పైసయే పరమాత్మ అంటున్న కొందరు అధికారులు










మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 27): మణికొండ మున్సిపల్ పుప్పాలగూడ సర్వే 128 ,135,146 ప్రభుత్వ స్థలం దొరకకుండా పోయిన వైనం. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవెన్యూ శాఖ కంచె చెను మేసినట్టు వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావుతీస్తుంది. మణికొండ మున్సిపల్ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇక్కడ గజం స్థలం లక్షల రూపాయల విలువ అలాంటిది ఎకరాల్లో భూమి క నిపించ కుండా మాయం చేస్తున్న రెవి న్యూశాఖ అధి కారుల మౌనం వెనుక రహస్యం అర్థం కావడం లేదు. జనవాసాల్లో కాంక్రీట్ మిషన్ బజాప్తా రన్నింగ్ చేస్తున్న పోల్యూషన్‌తో సతమతం చేసేందుకు రంగంసిద్ధం చేస్తున్న రెవెన్యూ ఆర్ ఐ పక్కచూపులు అర్థం ఏమిటో ప్రజలు ఆవేదన పడుతున్నారు. రెవెన్యూశాఖ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా బిల్డర్ ఆనందం కోసం నెక్నాంపూర్ సర్వే 128,129, 130,135, 145, 146, 147, 148,149 సర్వే నెంబర్‌లో పద్దెనిమిది ఎకరాల స్థలం పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి నెక్నాంపూర్ సర్వే నెంబర్ 146 రెండు ఎకరాల పదిగుంటలు స్థలం ఎక్కడ అంటున్న అధికారులు నోరు మెదపడం లేదు. నాలా నుండి ఎంత దూరంగా 18ఫ్లోర్లు ఉండాలి బఫర్‌జోన్‌లో 18ఫ్లోర్లు వేస్తే ఫ్రీ లంచ్‌లో కోనుగోలు చేస్తున్న వారి పరిస్థితి ఏంటీ, కొనుకున్న వారు తరువాత నాలాలో కుంగిపోతే మందిప్రాణాలు గాలిలో దీపాలుగా మారుతాయి. ఏ కోణంలో ఇరిగేషన్ ఎన్‌ఓసి ఇస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు ఏ ఈఈ జాడ లేకపోవడంతో ఏ ఈ జోరు పెంచి దూకుడు వ్యవహారం ఉపందుకుంది. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ సంయుక్తంగా గత ప్రభుత్వ వైట్ కాలర్ మనుషులు వారికి ఇప్పటికి అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు అశ్చర్యానికి గురి చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలు కాపాడి ప్రభుత్వ ఆస్తులను రక్షణ కల్పించాలని స్థానికులు కొరుతున్నారు.

# పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను...వేగవంతం చేయాలి

## - అధికారులకు కలెక్టర్ శశాంక సూచన



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27) : పార్లమెంటు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారంఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించు పోలింగ్, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అందజేయడం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, తదితర అంశాలపై దిశా, నిర్దేశం చేసారు. ఎన్నికల విధులు నిర్వహించు సిబ్బందికి తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల విధులను నిర్వహించు ప్రతి ఒక్కరూ తమ ఓటు వేసేలా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఫారం - 12 అందించి, పోస్టల్ బ్యాలెట్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అన్ని వివరాలతో దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసే విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా ఏర్పాట్లను వేగవంతంగా చేయాలన్నారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హోమ్ ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమ సింగ్, డీఆర్‌ఓ సంగీత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కృష్ణారెడ్డి, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ హైకోర్టు నిర్మాణానికి...

# 100 ఎకరాల భూమి

***మొదటిపేజీ తరువాయి...*** ఉద్యాన విశ్వవిద్యాలయాల నుంచి 100 ఎకరాల భూమిని తెలంగాణ హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం అభినందించదగ్గ విషయమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను ప్రత్యేకంగా అభినందించారు. న్యాయ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఇది ఆధునిక సాంకేతికత మరియు మౌలిక సదుపాయాలను కలిగి ఉండేలా నిర్మించుకోవడానికి కేటాయించడం, కోర్టు గదులు, న్యాయమూర్తుల గదులు, పరిపాలనా కార్యాలయాలు, లైబ్రరీలు ఇతర సహాయక సేవలతో సహా హైకోర్టుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడానికి కొత్త కాంప్లెక్స్ రూపొందించుకోవడం, అడ్మిన్ స్టేషన్, న్యాయమూర్తులకు వసతులు కల్పించేలా నిర్మించుకోవడం అద్భుత కట్టడం మిగిలిపోతుంది అన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న న్యాయస్థానాలు, కనీస వసతులు లేని నిర్బంధంలో ఉన్నాయని, నేటితో తెలంగాణ హైకోర్టు నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా న్యాయస్థానాలు రూపుదిద్దుకోబోతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నరసింహ, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ భట్టి, ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, డిజిపి రవి గుప్త, జిల్లా కలెక్టర్ శశాంక తదితర అధికారులు, జిల్లా న్యాయమూర్తులు పాల్గొన్నారు.

### మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశంపై

# అవగాహన కలిగి ఉండాలి

***మొదటిపేజీ తరువాయి...*** శిక్షణకు హాజరైె ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ ద్వారా హాజరు తీసుకోవాలని అన్నారు. అవగాహనరాహిత్యం వలన పొరపాట్లు జరగడానికి అస్కారం ఉంటుందని తెలిపారు. శిక్షణకు హాజరైె ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ప్రతి ఒక్కరు ఈవీఎం ఆపరేటర్ చేసేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది ఎంత అవగాహనతో పని చేస్తే ఎన్నికలు అంత బాగా నిర్వహించగలుగుతామని తెలిపారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సరైన శిక్షణ ఇవ్వకపోతే తప్పులు జరిగే అవకాశం ఉంటుందన్నారు. మాకు పోల్ నిర్వహణ, ఈవీఎం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలను, ప్రీ పోల్, పోలింగ్ తర్వాత చేయాల్సిన పనులు విడమర్చి చెప్పాలని, నిబంధనలను వివరించాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి, చేయకూడనివి స్పష్టంగా వివరించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్‌ఓ సంగీత, డీఈఓ సుసింధర్ రావు, జిల్లా స్థాయి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన్నె జీవన్‌రెడ్డిని గెలిపించుకుందాం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 27) : పాలమూరు ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె జీవన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు రఘు, టీపీసీసీ సభ్యులు బాబర్‌ఖాన్‌లు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కార్మికుడిగా జీవనాన్ని ప్రారంభించిన మన్నె జీవన్‌రెడ్డి పారిశ్రామికవేత్త స్థాయికి ఎదిగారని, అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీగా గెలిపించుకుందామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, బస్వమప్ప, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 27): షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ కృష్ణవేణి దిలీప్‌చంద్ర కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌన్సిలర్‌కు కండువా వేసి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని గుర్తించి పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. రాబోయే ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పార్టీలో చేరిన కౌన్సిలర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, రఘునాయక్, బాల్‌రాజ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ బిజెపి 239 బూత్‌కమిటి అధ్యక్షులుగా బంగారు శ్రీశైలం

**నూతన కమిటిని అభినందించి ధృవీకరణ పత్రం అందజేసిన బిజెపి మండలాధ్యక్షులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 27): భారతీయ జనతాపార్టీ కలకొండ 239వ బూత్ కమిటి ఎన్నికను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ ముఖ్య అతిధిగా హాజరైె నూతన కమిటి ఎన్నికను పర్యవేక్షించారు. ఈసందర్భంగా బూత్ కమిటి అధ్యక్షులుగా బంగారు శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా మంగ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పున్న సతీష్, సోషల్‌మీడియా కన్వీనర్‌గా పసునూరి అంజనేయులు చారి, కార్యవర్గసభ్యులుగా తాండ్ర మల్లేష్, పసునూరి శివ, ఎం.డి సలీంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటిని బిజెపి మండలాధ్యక్షులు పెద్దయ్యయాదవ్ అభినందించి ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు ఎంతో విలువైంది : కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



ఓటు పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

మొదటిపేజీ తరువాయి...

బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓటు ఫర్ షుర్ నినాదంతో పట్టణంలో ఎన్నెపల్లి చౌరస్తా నుండి అలంపల్లి చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 5కే రన్ ను జిల్లా ఎస్పి కోటి రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ గార్లతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఐ ఓటు ఫర్ షుర్ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల కోసం ఓటర్ కార్డులు సవరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో గాని , పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్లు, అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. ముందుగానే ఓటు హక్కు ఉన్నవారు ఓటర్ జాబితాలో ఓటు ఉందా లేదా అని ఆన్లైన్ లో చెక్ చేసుకోవాలన్నారు. కుల, మతాలకు అతీతంగా డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పి కోటి రెడ్డి మాట్లాడుతూ, ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తునామని, పార్లమెంటు ఎన్నికలలో జిల్లాలో 80 శాతం ఓటింగ్ పెరిగేలా అందరు ఓటు హక్కు పై అవగాహన కలిపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నేను తప్పక ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఓటు అమూల్యమైనదని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా మే 13 వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపిలను ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటామని, డబ్బు, మద్యం ఇతర ఆకర్షణలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి ఏంఎ సత్తార్, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



2కె రన్‌లో అధికారులు

# పొగతో ఉక్కిరి బిక్కిరి

మొదటిపేజీ తరువాయి...



కంపెనీ ప్రధాన గేటు

ఈ కంపెనీ గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూ ఉన్న అండర్ కన్స్ట్రక్షన్ పేరుతో గ్రామపంచాయతీ కి పన్ను ఎగొట్టే విధంగా కంపెనీ తీరు ఉంది. కంపెనీ నుండి వెలువడే పొగతో చుట్టూ పక్కల గ్రామ ప్రజలు దుర్వాసన గల పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందితో సతమతం అవుతున్నారు. కంపెనీ ప్రమాణాలను పాటించకుండా దర్జాగా తమ ఉత్పత్తులను కొనసాగిస్తుంది. ఈ కంపెనీలో స్థానికులకు ఎలాంటి ఉపాధిని కల్పించడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇటీవలి కాలంలో కంపెనీలో ప్రమాణాలు పాటించకపోవడంతో భారీగా మంటలు ఎగసిపడి ప్రమాదానికి గురైంది. ఇంత జరుగుతున్నా అధికారులు కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలకు హానికరంగా మారిన కంపెనీపై చర్యలు తీసుకోవాలి.



పంట పొలాల్లో పారుతున్న నీరు

**ఇంకా అనుమతి పత్రాలు ఇవ్వలేదు: తహసిల్దార్ సాజీదా బేగం**

కంపెనీ నుండి అనుమతి పత్రాలు కోరనగా ఇంకా ఎలాంటి పెర్మిషన్ పత్రాలను ఇవ్వలేదు. త్వరలో పూర్తిగా విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.

**విచారాణ చేపడుతాం**
**: షఫీ ఉల్లాఖాన్ ఎంపీఓ**



కంపెనీ పర్మిషన్‌కు సంబంధించిన పత్రాలను ట్యాక్స్ గ్రామపంచాయతీకి చెల్లిస్తున్నారా లేదా అనే విషయాలను సేకరించి సరియైన ఆధారాలు లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.

# మహిళలపై దాడి చేయడం అమానుషం

**చెంగిచెర్ల బాధితులను పరామర్శించిన ఎంపీ బండి సంజయ్**



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి బండి సంజయ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 27): హిందూ మహిళలపై దాడి చేయడం ఏంటని ఇది అమానుషమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. హోలీ వేడుకలు చెంగిచర్లలో ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసిన ఘటనలో గాయపడిన పలువురు మహిళలను పరామర్శించేందుకు బండి సంజయ్ చెంగిచెర్లకు వస్తున్నారనే సమాచారంతో బిజెపి నేతలు, స్థానికులు భారీగా చేరుకోవడంతో పోలీసులు భారీ కేడ్లను సైతం ఏర్పాటు చేశారు. బాధితులను కలవడానికి వచ్చిన బండికి అనుమతి లేదంటూ పోలీస్ లు బండి సంజయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేయగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో పోలీసులకు కార్యకర్తలకు తోపులాట జరగడంతో బారికేడ్లను సైతం లెక్కచేయకుండా తోసుకొని వెళ్ళి గాయపడిన మహిళల వద్దకు చేరుకొని బాధితులను పరామర్శించి ఇటీవల జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకుంటున్న హిందూ మహిళలపై అకారణంగా ఓ వర్గం దాడి చేయడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు బాధితులపైనే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని, ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఘటనకు బాధ్యులైన వారి పై కేసులు నమోదు చేయాలని, లేని యెడల తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇది హిందూ మహిళలపై ఏకపక్షంగా జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పిట్టల బస్తీ వాసులకు బాసటగా నిలిచి వారికి తగిన భద్రతను కల్పించి, రెండు పడుకల ఇళ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు భారీ భద్రతా చర్యలు చేపట్టాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచించారు.

# మృతి చెందిన ఎస్ఐ కుటుంబానికి చెక్కు అందజేత

● జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి



చెక్కును అందజేస్తున్న జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 27): తాండూర్ పోలీస్ స్టేషన్లో పని చేస్తూ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ఐ గంగయ్య కుటుంబ సభ్యులకు భద్రత నుండి వచ్చిన 16 లక్షల రూపాయల చెక్కు, విడో ఫండ్ నుండి వచ్చిన 10,000 రూపాయల చెక్కు జిల్లా ఎస్పి కోటిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, పోలీస్ డిపార్ట్మెంట్లో పని చేసి రిటైర్డ్ అయినా అధికారుల వారి కుటుంబ సభ్యులు, ఏదైనా కారణాలతో పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులు ఎప్పటికీ పోలీస్ డిపార్ట్మెంట్ కుటుంబంలో సభ్యులే, ఎల్లప్పుడు పోలీస్ కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటామన్నారు. ఏదైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే నేరుగా కలిసి తమ సమస్యలను చెప్పుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఒ జోతిర్మని, బడ్జెట్ సూపరింటెండెంట్ మోహనప్ప తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● పంచాయతీ కార్యదర్శులను ఆదేశించిన డీపీఓ సుధారాణి

● కరన్ కోట్, బెల్కటూర్లో పర్యాటన



త్రాగునీటి ట్యాంకర్‌ను పరిశీలిస్తున్న డిపిఓ సుధారాణి

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 27): వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రా మాల్లో తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారిణి(డీపీఓ) సుధారాణి పంచాయతీ కార్య దర్శులను హెచ్చరించారు. బుధవారం మండల పరిధి లో ని బెల్కటూర్,కరన్ కోట్ గ్రామాల్లో ఆమె పర్యాటించారు. ముందుగా బెల్కటూర్ గ్రామంలో స్మశాన వాటిక వద్ద ఉన్న బోరు మోటరు మరమ్మత్తులు చేయించాలని కార్య దర్శిని పార్వతమ్మను ఆదేశించారు. అదేవిధంగా గ్రా మాల్లో అక్కడక్కడ నీటికులాయిల వద్ద ఆన్‌ఆఫ్ సిస్టంలను ఏ ర్పాటు చేయాలన్నారు. తాగునీటిని వృథా చేయోద్దని హెచ్చరిం చారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలిం చారు. పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ ట్యాక్స్ రూ. 6 లక్షల కట్టా ల్సి ఉన్న కేవలం రూ. 1 లక్ష మాత్రమే ట్యాక్స్ కట్టడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కరన్ కోట్ గ్రామంలో డీపీఓ సుధారాణిపర్యాటన చేశారు. గ్రామంలో ఐదు వాటర్ ట్యాంకలు ఉన్నప్పటికి వడ్డేరబస్తీలో ఉన్న వాటర్ ట్యా ంకుకు పైప్ లైన్ కనెక్షన్ లేకపోవడంతో తాగునీటికి ఇబ్బ ందులు పడుతున్నారని కాలనీవాసులు వాపోతు న్నారు సమస్యను పరిష్కరించాలని కార్యదర్శి ఆనంద్ రావుకు డీపీఓ సూచించారు. ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోనే మేజర్ గ్రామ పంచాయతీ కరన్కోట్ గ్రామంలో సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ డీఓ విశ్వప్రసాద్, ఎంపీఓ రతన్సింగ్, మిషన్ భ గిరథ ఏడీ ప్రతిభ, ఏపీఓ నరోత్తంరెడ్డి, నాయకులు రాజకుమార్,శరణుబసప్పలు ఉన్నారు.



రికార్డులను తనికీ చేస్తున్న దృశ్యం

# మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 27) : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టితో గెలిపిస్తామని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి నివాసంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మన ప్రారంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే, ఈ ప్రాంతం సాగునీటితో సస్యశ్యామలం కావాలంటే డిల్లి నుండి అత్యదిక నిధులు తీసుకరావాలన్నా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వంచనలేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక వార్డు సభ్యుని గెలుపుకోసం ఎలా కష్టపడ్డారో అదేవిధంగా పనిచేసి మల్లురవిని అత్యధిక మిజార్టితో గెలిపించుకుందామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ నాగర కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా తనను అధిష్టానం ఎంపిక చేసిందని, అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని అందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృత నిశ్చయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు చిత్తరంజన్ దాస్, మల్లు రవికి తన సంపూర్ణ మద్దతు తెలిపారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ, పార్లమెంటు అభ్యర్థి

## మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



మల్లురవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల ఇటీవల బిజెపి పార్టీలోకి వెళ్లడం జరిగిందని, పార్టీలో నాకు సరైన గౌరవం లేనందున ఈరోజు తన సొంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని పార్లమెంటు ఎన్నికలలో మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించడానికి తను శాయాశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యాక్షులు యాట నర్సింహ్మా, పిసిసి సెకరెటరి శ్రీనివాస్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ గట్ట కేశవరెడ్డి, రాష్ట్ర కిసాన సెల్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, అంజయ్యగుప్త, మాజీ ఎంపిపి లక్ష్మిదేవి రఘురాములు, రవిందర్‌యాదవ్, మల్లేష్, తిరుపత్‌రెడ్డి, రాములు, డేవిడ్, వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, అజీజ్, అంబాజీ, ఓకారం, కాకి కృష్ణ, హరిమోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# చెంగిచెర్ల బాధితులను పరామర్శించిన బండి సంజయ్ - బుక్క వేణుగోపాల్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 27) : మెన్న హోలీలో చెగిచెర్లలో రెండు సామాజిక వర్గాల మధ్య జరిగిన ఘటన సంధర్భంగా అక్కడ మహిళలు తీవ్రంగా గాయపడడంతో... పరిస్థితిని గ్రహించిన బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్‌లు బాదితులను పరామర్శించడం కోసం చెంగిచర్లకు వెళ్లడంతో అక్కడ ఉద్రిక్త వాతావరనం నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించడంతో ఉద్రిక్తతల మధ్య చెంగిచర్ల పిట్టల బస్తీలో వందలాది కార్కర్తల మధ్య గాయపడిన మహిళా బాదితులను పరామర్శించారు బండి సంజయ్-బుక్క వేణుగోపాల్‌లు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు భారతీయ జనాతాపార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అవకాశవాద రాజకీయాలకు తెరలేపిందే బీఆర్ఎస్ పార్టీ

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 27): అవకాశవాద, ఫిరాయింపు రాజకీయాలకు తెరలేపిందే బీఆర్ఎస్ పార్టీ అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి విమర్శించారు. బుధవారం పత్రిక ప్రకటనతో తెలుపుతూ...అవకాశవాద రాజకీయాలకు బుద్ధి చెప్పడం అని మాజీ మంత్రి చెప్పడం దెయ్యాలకు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. రంజిత్‌రెడ్డి ఎవరు అనేది బీఆర్ఎస్ పార్టీ టి కెట్ ఇచ్చి గెలింపించిన తర్వాతనే ప్రపంచానికి తెలిసింది అనడం అహంకారానికి నిదర్శనమని అన్నారు. పిరాయింపులు, అవకాశవాద రాజకీయాల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దొంగే దొంగ అరిచనట్టుగా ఉందన్నారు. గతంలో వైస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీఆర్ఎస్ ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే నాడు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నాడని ఎమ్మెల్యేలను సంతలో పశవులను కొన్నట్టుగా కొంటున్నాడని బెంబేలు ఎత్తిన కేసీఆర్ మాత్రం అధికారంలోకి రాగానే అ ( క్ ఎ్ ౦ పిరాయింపులు,అవకాశవాద రాజకీయాలకు నాంది పలికారని కప్పాటి అన్నారు. రాజకీయ వ్యవస్థను వ్యాపార సంస్థగా మార్చి పార్టీకోసం అహర్నిషలు పనిచేసిన నాయకులను పక్కన పెట్టి ఉద్యమం చేసిన నాయకులను కాదని డబ్బున్న బాడ బాబులకే టికెట్లు ఇచ్చి ఉద్యమ కారులకు ద్రోహం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. గురిగింజ సామెతలా బీఆర్ఎస్ నాయకులు తీరు ఉన్నదని, ఏనాడు పార్టీ జెండా పట్టి జై తెలంగాణ అనని వారిని ఎంపీ టికెట్‌లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని పాండురంగారెడ్డి బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

# ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు యత్నం

## - డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి





గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బిల్డింగ్ నిర్మాణం పేరుపై కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాన్ని ఫైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన కార్పోరేషన్ సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్‌తో కార్పోరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై పలు ఆరోపణలు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని జగదీశ్వర్ గౌడ్ అనే రియాల్టర్‌కు అప్పగించారని ఆరోపించారన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయ నిర్మాణానికి రెవెన్యూ అధికారులు కిస్మత్‌పూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 181 లో రెండు ఎకరాల 7 గుంటల ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ కార్పోరేషన్ నిర్మాణానికి మంజూరు చేశారన్నారు. మంజూరైన స్థలంలో మున్సిపల్ కార్యాలయం 1800 గజాలలో నిర్మాణం చేసి చిత్తు 2600 గజాలలో ప్రహరీ గోడ నిర్మించారన్నారు. మిగతా స్థలంలో కొద్దిగా వాహనాల పార్కింగ్ వదిలి మిగతా స్థలం ఖాళీగా ఉండటంతో ఆ స్థలాన్ని మాజీ మేయర్ విగ్నేశ్వర్ కాలనీ వెంచర్ యజమానితో కుమ్మక్కై కోట్ల రూపాయలు తీసుకొని రోడ్డు ఇచ్చారని కార్పొరేటర్లు తెలిపారు.

# యాచారంలో సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



- 24 గంటలు వైద్య సేవలు
- ల్యాబ్ ఫార్మసి సౌకర్యం కలదు
- పేద ప్రజలకు వైద్యం అందరికీ అందుబాటులో
- ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష
- డాక్టర్ హాస్య (ఎంబిబిఎస్) గైనకాలజిస్ట్



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 27): యాచారం మండల కేంద్రంలో సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను ముత్యాల నవీన్. కొంగర గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష ప్రారంభించారు. డాక్టర్ హాస్య మాట్లాడుతూ.. ఆధునిక పరికరాలతో అందరికీ అందుబాటులో వైద్యం ఉండేలా.. పేద ప్రజల కోసం తక్కువ ఖర్చుతోనే వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల సర్జరీలు మరియు మెడికల్ వైద్య సేవలు అందించబడుతాయని తెలిపారు. వెన్నెముకకు సర్జరీలు. సిజేరియన్ డెలివరీలు. గర్భాశయ సర్జరీలు. ఫైల్స్ సర్జరీలు. కుటుంబ నియంత్రణ సర్జరీలు. ఫోటో థెరపీ( జాండీస్ )కిడ్నీ స్టోన్స్ సర్జరీలు హాస్పిటల్లో అందుబాటులో ఉంటాయన్నారు. 24 గంటల్లో వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సిబ్బంది కోరారు.

# మల్లన్న గుడి నిర్మాణంకు రూ.30లక్షలు

-ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలి

-దాతలు దేవర వెంకట్‌రెడ్డి, బండారు శైలజాఆగిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 27) : ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీసర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. చేవెళ్లలోని మల్లన్న ఆలయం నిర్మాణానికి దాతలు దేవర వెంకట్‌రెడ్డి, బండారు శైలజాఆగిరెడ్డిలు రూ.30లక్షలు విరాళం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్లలోని మల్లన్న గుడికి తమవంతు సహకారం అందించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని, గ్రామంలో ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గుత్తి మల్లేష్, దండు సత్తి, టేకులపల్లి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మస్జీద్ మినార్‌ను ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

**కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డికి ఎంఐఎం పార్టీ, మైనారిటీ నాయకుల వినతి**



సీఐ శ్రీధర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఎంఐఎం పార్టీ, మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 27): మస్జీద్ మినార్‌ను ధ్వంసం చేసిన దుండగులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం కుదురుమళ్లలో మంగళవారం రాత్రి మస్జీద్‌పై ఉన్న మినార్‌ను దుండగులు ధ్వంసం చేశారని బుధవారం ఎంఐఎం, మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు దుండగులను గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా దుండగులను త్వరలోనే పట్టుకొని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ, మైనారిటీ నాయకులు హాఫీజ అబ్దుల్ కరీం, షేక్ రుమాన్, ఎండీ.సర్దార్ హుసేన్, ఎండీ.రహీం, ఎండీ.షేక్ అహ్మద్, ఎండీ.షంశీర్, ఎండీ.ముర్తజా, ఎండీ.అజహర్, ఎండీ.అన్వర్, ఎండీ.ఆమేర్, ఎండీ.ఫేరోజ్, ఎండీ.ఆబేద్, ఎండీ.అర్షద్, ఎండీ.అలీమ్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధే బిజెపి లక్ష్యం

**కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతారెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న సంగీతారెడ్డి



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 27): మహిళలు అభివృద్ధి చెందాలన్నదే బిజెపి లక్ష్యమని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ గంజ్ ప్రాంతంలో ఉన్న రుద్రమదేవి సంస్థలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటే ఫ్యామిలీ బలంగా ఉంటుందన్నారు. పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముద్రా పథకం ద్వారా మహిళలకు రుణాలు ఇస్తున్నారన్నారు. వృత్తి నైపుణ్యంలో శిక్షణ కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మేలు జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వికారాబాద్ శాటిలైట్ టౌన్ అనే మాట ఎన్నో ఏళ్లుగా వినిపిస్తున్న మాట అన్నారు. దీని కోసం ఇప్పటికే ప్రపోజల్ కూడా పెట్టారన్నారు. ఇది నిజం కావాలంటే అభివృద్ధి ఒకవైపు, కనెక్టివిటీ ఇంకోవైపు జరగాలన్నారు. అప్పుడు ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని చెప్పారు. ఈ వృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బిజెపి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# బీవీహెచ్‌పిఎస్ కోటిపల్లి మండల నూతన కమిటీ అధ్యక్షునిగా కొత్త జర్నయ్య ఏకగ్రీవంగ ఎన్నిక

కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 27): భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో బుధవారం కోటిపల్లి మండలంలోని వివిధ గ్రామాల దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు నూతన కమిటీ అధ్యక్షునిగా కొత్త జర్నయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా కోటపల్లి మండల అధ్యక్షులు జర్నయ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో దివ్యాంగులకు ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ప్రతి నెల ఇచ్చే ఆసరా పింఛన్లు ఒకటో తారీకు నుండి 5తారీకు వరకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగుల దివ్యాంగులకు ఉపాధి చూపించాలని, అదేవిధంగా బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ అదేవిధంగా వికారాబాద్ జిల్లా దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు చంద్రయ్య, తూర్పు రామయ్య, సిద్ది ఆనందం, నవనీత, బండి యశోద తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.


నూతనంగా ఎన్నికైన అధ్యక్ష పదవి పత్రాన్ని అందుకుంటున్న జర్నయ్య

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**★ మండల వైద్యాధికారి మాధురి**

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 27): ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జవహర్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 32 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 26 మంది శుక్లాల వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వీరికి ఉచితంగా కంటి ఆపరేషన్ చెయ్యడమే కాకుండా, భోజనాలు అన్ని రకాల వసతులు కల్పిస్తూ మూడు రోజులు హాస్పిటల్ లోనే ఉంచుకొని కంటి అద్దాలు ఇచ్చి ప్రభుత్వ వాహనంలో కుల్కచర్ల హాస్పిటల్ లో వదిలి వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి, ఏఎన్ఎం సుజాత, జంగమ్మ, ఫార్మసిస్ట్ రమేష్, అటెండర్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్, ఆయ లింగమ్మ, తదితరులు ఉన్నారు.


కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రజలు

## 30న తాండూరులో బిఆర్ఎస్ పార్టీ

# ఎన్నికల సన్నాహక సమావేశం

- జోరు హోరుగా ఏర్పాట్లకు శ్రీకారం
- నేడు తాండూరు రానున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 27): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం ఈ నెల 30వ తేదీన శనివారం నాడు తాండూరు టౌన్ లో ఏర్పాటు చేశారు బి అర్ ఎస్ పార్టీ కి సంబంధించిన ఈ సమావేశాన్ని జోరు హోరుగా జరుపుకోవడానికి ఆ పార్టీ కి చెందిన నేతలు శ్రీకారం చుట్టారు ఇందుకు సంబంధించి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలతో చర్చించడానికి స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేడు గురువారం నాడు తాండూరుకు వస్తున్నారు. గతం లో రెండు సార్లు సన్నాహక సమావేశం ను జరపాలి అనుకున్న కొన్ని అనివార్య కారణాల తొ రద్దు చేశారు ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఇతర పార్టీలోకి వెళ్ళడానికి చూస్తున్నారని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇందులో ఎలాంటి వాస్తవం లేదు అని ఆయన పార్టీలోనే ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు అని ఆయన ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఏదిఏమైనా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు ప్రాంతంలో ఎంతో అభివృద్ధి నీ సాధించారని ఇప్పుడు నెలకొని ఉన్న అతి దుస్థితినీ చూసి ఎక్కడ చూసిన ఇదే చర్చ సాగడం కొనమెరు.

# నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యహరిచంద్ర

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 27): ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండి కృషి చేయాలని ఎంపీపీ సత్యహరిచంద్ర, జడ్పీటీసి రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్యసమావేశంనిర్వహించారు. సమావేశంలో అధికారులు ఒకరి వెంట ఒకరు వచ్చి తమ నివేదికలు చదివి మమ అనిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు.సమస్యలు పలుమార్లు సభ దృష్టికి తెచ్చినా పరిష్కారం కావడం లేదని పలువురు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, పిఏసిఎస్ చైర్మన్, కనకం మొగులయ్య, తహసిల్దార్ మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బసవలింగేశ్వరస్వామి ఆరాధనోత్సవాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 27): కొడంగల్ పట్టణంలోని శ్రీ నిరంజన మఠంలో వీరశైవలింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ బసవలింగేశ్వరస్వామి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కాశీ జగద్గురు వేద పాఠశాల కిషన్‌నగర్ పాడ్‌నగర్ పురోహితులు మల్లికార్జునస్వామి, మఠం విజయకుమార్, గద్దం చంద్రశేఖర్, శ్రీశైల వేద పాఠశాల మహేశ్‌కుమార్, వీరశైవలింగాయత్ సభ్యులతో స్వామివారికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, గంధం తదితర సుగంధ ద్రవ్యాలతో రుద్రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గురు నిరంజన మఠం పీఠాధిపతి శ్రీ సిద్ధలింగ మహాస్వామి మాట్లాడుతూ సమాజం అభివృద్ధి సాధించాలంటే ధర్మాన్ని పరిరక్షించుకోవడంతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ ధర్మాన్ని పాటిస్తూ దైవారాధన చేయడంతో సాధ్యం కానిది ఏది ఉండదన్నారు. ఆధ్యాత్మికత, దైవారాధనతో మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అనంతరం శ్రీ సిద్ధలింగ మహాస్వామిని వీర శైవలింగాయత్, లింగ బలిజ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. ఆరాధనోత్సవాల్లో వీరశైవలింగాయత్ సభ్యులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథరెడ్డి, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్ రెడ్డి, నియోజకవర్గ వీరశైవలింగాయత్ సభ్యులు ఆరాధానోత్సవాల్లో పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలు





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 27): హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ సద్గురు మలయాళ స్వామి భక్త బృందం సమీపంగా బాలాపూర్ ఎస్ పి ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలు బుధవారం అంగారంగా వైభవంగా ముగిశాయి. భారత సనాతన ధర్మాన్ని నలుమూలలా విస్తరించాలని ఈ సభలలో పలువురు ప్రముఖులు చెప్పారు. ఉదయం పరమ పూజ శ్రీ పరిపూర్ణానందగిరి స్వాముల వారికే భగవద్గీత అధ్యయనాల సామూహిక పారాయణం చేశారు. అనంతరం దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ మురుకుంట రాజేశ్వర శర్మ నేతృత్వంలో భక్తులకే సామూహిక చండీ హోమం పూర్ణాహుతి నిర్వహించారు. తరువాత జరిగిన సభలో శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు విద్యా నృసింహ భారతి ఉపన్యాసం చేశారు. అనంతరం వారిని పరిపూర్ణానందగిరి స్వాములవారు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా ప్రసంగించారు.... వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పీఠాధిపతులు మఠాధిపతులు మాతాజీలు సనాతన ధర్మం గురించి ఉపన్యాసాలు చేశారు. చివరగా పరిపూర్ణానందగిరి స్వాములవారు ప్రసంగిస్తూ మూడు రోజులపాటు నిర్వహించిన 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలు విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి, పరమ పూజ శ్రీ అభిషేక చైతన్య స్వాముల వారు పరమ పూజ శ్రీ అప్రమేయ నందగిరి స్వాములవారు శ్రీ అసంగనందగిరి స్వాములవారు వేదాంత జ్ఞాన మహాసభల అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా, బోప్పన కృష్ణ ప్రసాద్ కన్వీనర్ కాశెట్టి పాండు గుప్తా, దయాకర్ గుప్తా, రెడ్డిశెట్టి చంద్రశేఖర రావు, అల్లాడి నాగభూషణం, కే శివకుమార్, లింగా ప్రకాష్ గుప్తా, కే వెంకటేష్ మేరు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పీఠాధిపతులు మఠాధిపతులు స్వామిజీలు వేలాది మంది భక్తులు దాదాపు 5000 మంది బుధవారం ఒకేరోజు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీగా జ్ఞానేశ్వర్ గెలుపును ఎవ్వరూ ఆపలేరు



## బీఆరెస్ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్

శంషాబాద్, మేజర్న్యూస్ (మార్చ్ 27) : పార్లమెంటు ఎన్నికలో చేవెళ్ల నియోజక వర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ విజయం సాధించడం ఖాయమని బీఆరెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. నేడు కాంగ్రెస్ బీజేపీలు ఎవరికి వారు పగ టి కలలు కంటున్నారన్నారు. చేవెళ్ల అభివృద్ధిలో కేసీఆర్ పాత్ర ఎంతుందో ఇక్కడి ప్రజలకు తెలుసన్నారు. అవకాశం కోసం రాజకీయాలుచేసే పార్టీలు మరే వారి వెనుకాల బీఆర్ఎస్ క్యాడరు ఎవ్వరూ పోలేరు కేసీఆర్ ఆద్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాగుండేదని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల రోజులోనే అర్ధమైందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ బీజేపీలకు దిమ్మదిరిగే ఫలితం ఇవ్వబోతున్నారన్నారు. కేసీఆర్ బొమ్మతో గెలిచిన రంజీత్రెడ్డిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించబోతున్నారన్నారు. చేవెళ్ల అభివృద్ధిలో రంజీత్రెడ్డి పాత్ర ఎంతుందో ప్రజలకు చెప్పి ఓటు అడగాలన్నారు. చేవెళ్ల పార్లమెంటులో మహేశ్వరం, రాజేంద్రనగర్, శేర్లింగంపల్లి, చేవెళ్ల ఎమ్మెలలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు. ఇక్కడ ఇంత బలంగావున్న బీఆరెస్ను ఓడించడమనేది కల్ల మాత్రమే అవుంది అది కాంగ్రెస్ బీజేపీలకు సాధ్యం కాదన్నారు. ఏదిఏమైనా ఈసీరి చేవెళ్ల పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ విజయం సాదించడం తథ్యమని అందుకు బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ఉత్తేజంతో పనిచేయడానికి సిద్దంగా వున్నారన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల భలమే బీఆరెస్ విజయానికి ముఖ్యకారణమని రాచమల్ల సురేష్ అన్నారు.

# డిసిసి అధికారప్రతినిధి శ్రీనివాస్రెడ్డికి పితృవియోగం

## మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి, టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు



కడ్తాల్, మేజర్న్యూస్ (మార్చి 27): కడ్తాల్ ఎంపిటిసి సభ్యులు, డిసిసి అధికార ప్రతి నిధి గూడూరు శ్రీని వాస్రెడ్డి తండ్రి నారా యణరెడ్డి గతకొంత కాలంగా అనా రోగ్యంతో బాద పడుతూ బుధవారం తెల్లవారు జామున మృతిచెందారు. ఈమేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్గౌడ్, సర్పంచ్ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, ఆమనగల్లు మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్రెడ్డి, కడ్తాల్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు కేతావత్ హీరాసింగ్నాయక్లతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నారాయణరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్రెడ్డి, కుటుంబీకులను ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి, టిపిసిసి సభ్యులు పరామర్శించి ఓదార్చారు. నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులర్పించినవారిలో రాంచందర్నాయక్ , లాయక్అలీ, మల్లేష్గౌడ్, భాస్కర్రెడ్డి, మోహన్రెడ్డి, జహంగీర్అలీ తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ కార్య వర్గంచే చల్లా నర్సింహారెడ్డికి సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 27): హైదరాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ మలయాళ స్వామి ఆశ్రమం చిత్తూరు వారు నిర్వహిస్తున్న 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలో మూడవ రోజు నాడు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిని, కార్పొరేటర్ చల్లా కవితా బాల్ రెడ్డిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. హైదరాబాదు పట్టణ ఆర్యవైశ్య మహాసభ మలయాళ స్వామి ఆశ్రమం చిత్తూరు వారిచే 98వ సనాతన వేదాంత జ్ఞాన సభలు మూడు రోజులుగా ఎస్ పి ఆర్ కన్వెన్షన్ ఆర్సీఐ రోడ్డులో జరుగుతున్న విషయం విధితమే ఈ నేపథ్యంలో కన్వెన్షన్ లో చండీ హోమం సనాతన వేద జ్ఞాన సభలు జరిగాయి. అనేకమంది స్వాములు డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిని, కార్పొరేటర్ చల్లా కవితా బాల్రెడ్డిని తగు విధంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు జిల్లా అధ్యక్షులు సరాపు లక్ష్మణ్ గుప్త, కన్వీనర్ పాండు గుప్తా, కో కన్వీనర్ లు అల్లాడి నాగభూషణం, మేడం దయాకర్, కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పండితులు పీఠాధిపతులు సభకు హాజరయ్యారు. ఈరోజు సుమారు 5,000 మంది పాల్గొని సభను దిగ్విజయం చేశారు. అనంతరం భోజన ప్రసాద వితరణ జరిగిందని తెలిపారు.

# రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అబ్దుల్ భారీ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్27):రాబోయే లోక్ సభ ఎన్నికల్లో జల్ పల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి.బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ భారీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సీఎం వివరించినట్లు తెలిపారు.

# మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 27)మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిడిపిఓ రోజా చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో బుధవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు మానవ అక్రమ రవాణా పై రెండు రోజుల శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో సిడిపిఓ మాట్లాడుతూ మనుషులను వయస్సు, లింగ బేధం లేకుండా ఆర్థిక అవయవ లైంగిక స్వలాభం కోసం అక్రమంగా రవాణా చేయడం అమానుషమైన చర్య అని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి అక్రమ రవాణాను అడ్డుకోవడంలో వారిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సురేష్, అనిల్, అంబర్ సింగ్, మిథాలీ రాజ్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడ పిఏసిఎస్ చైర్మన్గా పాండురంగారెడ్డి ఎన్నిక



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 27): ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా ఏదుళ్ళ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ గా కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి లను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల సమీపంలో ఉప్పరిగూడ సహకార సంఘం గత చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో సుదర్శన్ రెడ్డి కోర్టును ఆశ్రయించి చైర్మన్ ఎన్నికపై గతంలో సంబంధిత అధికారులు వాయిదా వేశారు. బుధవారం సేరిగూడ గ్రామంలో ఉన్న సమీపంలో ఉన్న పిఏసిఎస్ కార్యాలయంలో సహకార సంఘం జిల్లా అధికారి ధాత్రి దేవి ఆధ్వర్యంలో మరోసారి బల నిరూపణ కోసం 13 మంది డైరెక్టర్లలో 11 మంది మెజారిటీగా హాజరై ఏదుళ్ళ పాండురంగారెడ్డిని నూతన చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెజారిటీగా ఏదుళ్ళ పాండురంగారెడ్డికి మెజారిటీ కోరం ఉండటంతో ఆయనే నూతన చైర్మన్గా అధికారికంగా ప్రకటించారు. అనంతరం కార్యాలయం సమీపంలో అభిమానులు టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదుళ్ల జంగారెడ్డి, కారింగ్ విశాల, వర్త్య సీతయ్య, బొమ్మ కంటి అశోక్, మేడిపల్లి వుల్లయ్య, సుబ్బారి జంగయ్య, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లల్ల పోచమ్మ, గుర్రం సుధాకర్ రెడ్డి, క్యామ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులకంటే పవిత్రమైనది

## ఉపాధ్యాయులు కె.మారుతి పదవీ విరమణలో తెలంగాణ బిసి కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః మట్టిలో మాణిక్యాలను వెలికితీసే వారు ఉపాధ్యాయులని, ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో కంటే పవిత్రమైనదని తెలంగాణ బిసి కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్ అన్నారు. గురువారం నాడు స్థానిక కెబిఆర్ ఫంక్షన్ హాల్లాల్ లో పిఆర్‌టియు తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలంపల్లి తెలుగు ఉపాధ్యాయులు కె.మారుతి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలలో మారుతి కీలక భూమిక పోషించా రని అన్నారు. ఆయన పదవీ విరమణ తరువాత కూడా సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ సంతోషకర జీవితం గడపాలని కోరారు. అనంతరం పి.ఆర్.టి.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ సంఘం ముందు ఉందని, ఈ సంఘం లో సభ్యులుగా పలు పదవులను నిర్వర్తిస్తూ ఎనలేని సేవలు చేశారన్నారు. మారుతి పదవి విరమణ కార్యక్రమం వారి తల్లిదండ్రుల కళ్ళ ముందు జరగడం అదృష్టదాయకమన్నారు. ఈ కార్యక్రమం లో పి.ఆర్.టి యు.తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకెశవరెడ్డి, వికారాబా ద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడియాల చంద్రశేఖర్, అమరనాథ్, వివిద మండలాల బాధ్యులు,వికా రాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షులు కె శ్రీనివాస్,దేవ దాస్,శాతవాహన సంఘం నాయ కులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన మారుతిని ఘనంగా సన్మానించారు.



# అర్హత లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆసుపత్రులకు హెచ్చరిక

- శ్రీ మణికంఠ పాలీ క్లినిక్, రాజు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లు సీజ్
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- డి.ఎం.హెచ్.వో డాక్టర్: టి. రఘునాథ స్వామి



క్లినిక్‌లను సీజ్ చేస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 27)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌లోని శ్రీ మణి కంఠ పాలీ క్లినిక్ అండ్ హెల్త్ కేర్ సెంటర్ ను మరియు చిలుకా నగర్‌లోని శ్రీ రాజు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి బుధవారం సీజ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన సిఫార్సుల మేరకు ఆయన ఈ నెల 27న, బుధవారం కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్:ఎన్. నారాయణరావు, ప్రోగ్రామ్ అధికారిణి గీత ప్రసాద్ బృందంతో కలసి ఉప్పల్ లోని నమోదుగాని పాలీ క్లినిక్ లు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలు చేశారు. అందులో భాగంగా, ఉప్పల్ లోని శ్రీ మణికంఠ హెల్త్ కేర్ అండ్ పాలీ క్లినిక్, చిలుకా నగర్ లోని శ్రీ రాజు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేశారు. ఈ క్లినిక్ లలో లభించిన వైద్య పరికరాల ఆధారంగా (సర్జికల్ కుట్టు సూదులు, సర్జికల్ కత్తెరలు, అన్ని పరిమాణాల మెడికల్ కట్టింగ్ షియర్స్, ఈ అండ్ టి ప్రొసీడ్యూరల్ మెటీరియల్స్, ఎపిడ్యూరల్ స్టెరాయిడ్ ఇంజెక్షన్‌లు, బి–టైప్ (పది లీటర్లు) ఆక్సిజన్ సిలిండర్, ( సర్జికల్ పిన్స్ డిస్టాప్లర్ వంటివి ) గా గుర్తించారు. యాజమాన్యంఅర్హత కలిగిన వైద్యులు, సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆసుపత్రిని నడుపుతోంది, ఇది ప్రజలకు ముఖ్యంగా అమాయక ప్రజలకు నష్టం కలిగిస్తుందని గుర్తించి, సీజ్ చేశారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు ... డి.ఎం.హెచ్.వో ... డా: రఘునాథస్వామి:**

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘునాథ స్వామి మాట్లాడుతూ, ఈ క్లినిక్‌లు చట్టవిరుద్ధంగా, అర్హత లేని, వైద్యులచే నమోదు లేకుండా చిన్న చిన్న శస్త్ర చికిత్స లు నిర్వహిస్తున్నాయన్నారు. అనుమతి లేకుండా, వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. దీంతో, ప్రజారోగ్యానికి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పై క్లినిక్లను పోలీస్‌లు ఇతర అధికారుల సమక్షంలో సీజ్ చేయడం జరిగిందన్నారు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఆసుపత్రిపై నైనా కఠిన చర్యలు ఉంటాయని డి.ఎం.హెచ్.వో డా: రఘునాథ స్వామి హెచ్చరించారు. అలాగే, సరైన దస్తావేజులు లేని మెసర్స్ మహాలక్ష్మి క్లినిక్, (చిలకనగర్) పైతెలం గాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్స్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 2010 ( కేంద్ర చట్టం ఔనీ. 23 ఆఫ్ 2010) అండ్ రూల్స్ 2022 నోటీసు జారీ చేశామన్నారు. ఈ తనిఖీలలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్: సౌందర్య లత, జిల్లా మీడియా ఆఫీసర్ అంజన్న, ఎం.పి.హెచ్.ఎస్ బి. ప్రకాష్, ఎం.పి.హెచ్.ఎపి. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



క్లినిక్‌లను సీజ్ చేస్తున్న అధికారులు



వైద్య పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం.

## గడ్డం సులోచన 'నానీ లోచనాలు'కవిత్వం..

**'ఇప్పుడు నా నీడ కన పడుతుంది అవును వెలుగులో నడుస్తున్నాను'–గడ్డం సులోచన**

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః

గడ్డం సులోచన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల స్వగ్రామం.పులిగిల్ల భువనగిరి జిల్లాలో ఉంటున్నారు.నానీ ఆలోచనలు గడ్డం సులోచన తొలి కవిత్వం. ఇది నానీల పుస్తకం.ఇటీవలే సాహితీప్రపంచం లోకి రివ్వున ఎగురుతూ వచ్చింది.ఈ కవిత్వంలోని పలు కవితలు ఇలా ఉన్నాయి... దండెం మీద బట్టలు ఆరేశా బొట్లు బొట్లుగా నీళ్ళు అవి నా స్వేదమే (పే7)/చీపురు ఇల్లు ఊడ్చినట్లే మనసులోని చెత్తనూ ఊడిస్తే బాగుండు(పే23) /ఏడుస్తూ పుట్టేది మనిషి మాత్రమే .జీవితసత్యాలను మెరుపులా చెప్పారు కవయిత్రి గడ్డం సులోచన.

## హోలీ పండుగ ఐక్యతకు చిహ్నం : కె.యం. ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ :

హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్య తాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె. యం. ప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం హోలీ పండు గ సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎస్ఎఫ్ఎ (ఎస్ఎఫ్ఏ)లు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె. యం. ప్రతాప్ ను తన నివాసంలో కలిసి హోలీ శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకొనే రంగుల పండుగ హోలీ అని, ప్రతి కుటుంబంలో హోలీ పండుగ సంతోషాలను నింపాలని అన్నారు.

## ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని కలిసిన తాండూరు సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్



యాలాల్, మేజర్ న్యూస్ (మార్చి 27)ః యాలాల మండలం: బుధవారం చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని కలిసిన తాండూరు సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రాబోయే పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నుండి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వికారాబాద్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సత్య ప్రకాష్ రెడ్డి తాండూర్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఎట్టి పరిస్థితుల్లో చేవెళ్ల గడ్డపైన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేటమే ఎజెండాగా పెట్టుకొని సోషల్ మీడియా కార్యకర్తలు అందరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతి కార్యకర్త సమిష్టి కృషితో విజయం సాధ్యం అన్నారు.

## బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం
- ఇరిగేషన్ ఏఈ పరమేష్



పోచమ్మకుంటలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 27)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి లోని పొచమ్మకుంట బఫర్ జోన్‌లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు కలిసి బుధవారం కూల్చివేశారు. పొచమ్మ కుంట చెరువు పరిధిలో నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఇరిగేషన్ అధికారుల కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన అధికారులు సదరు నిర్మాణాలు చెరువు పరిధిలో ఉన్నట్లుగా గుర్తించారు. ఓ వైపు ప్రభుత్వం చెరువుల ను సుందరీకరణ పేరుతో మరమ్మతు చేస్తుంటే.. చెరువు స్థలాన్ని ఆక్రమించి ఇళ్లను నిర్మించిన వారిపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అధికారులు తేల్చి చెప్పారు.

## న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం



న్యాయవాది సంతోష్‌కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 27): న్యాయవాదుల కొడంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా బొంరాస్‌పేట మండల కేంద్రానికి చెందిన కోపూరు సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం కొడంగల్‌లో జరిగిన ఎన్నికలో ఆయనను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో బుధవారం మండల కేంద్రంలో గ్రామస్థులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## చెక్‌డ్యాంలో గుర్తుతెలియని మృతదేహం



యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః మండల పరిధిలోని కోకట్ చెక్‌డ్యాంలో గుర్తు తెలియిన మృతదేహం గుర్తించినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతుడు వయస్సు 35–45 లోపు ఉంటుందని తెల్లజుట్టు, బ్లాక్ కలర్ టీ షర్టు, ఖాకీ కలర్ ప్యాంటు కలిగి ఉందన్నారు. ఎవరైనా గుర్తించినట్లయితే 8712670054 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపాలని కోరారు.

# ఇంకెన్నాళ్లు కంకర రోడ్డుపై కష్టాలు

- 2020లో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రూ.2.68కోట్లు మంజూరు
- సీఎం సొంత నియోజకవర్గంలోని నాగారం, రుద్రారం గ్రామలకు రోడ్డు కష్టాలు



యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా 2020 సంవత్సరంలో రూ.2.68కోట్లతో చెన్నారం గ్రామం నుండి అక్కంపల్లి పగిడిపల్లి మీదుగా నాగారం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రహదారికి సదరు కాంట్రాక్టర్ ఏడు కల్వట్లను పూర్తి చేశాడు. ఐదు కిలోమీటర్ల మేర గత రెండు సంవత్సరాల కింద కంకర పరిచి తారు వేయలేదు. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రారంభమైన రోడ్డు నిర్మాణం పనులు ఇప్పటివరకు అంతర్గతంగా మిగిలిపోయింది. కంకర పరచి రోడ్డు మార్చారు ఈ రహదారి చెన్నారం, పగిడిపల్లి, నాగారం, పటేల్ చింత తాండ, అదేవిధంగా బండమీది పల్లి నుండి జుంటుపల్లి శ్రీ సీతారామస్వామి దేవాలయంకు ప్రతి రోజులు వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. తెలంగాణ సీఎం సొంత కొడంగల్ నియోజకవర్గం కలిపే రోడ్డు అంతర్రాష్ట్ర సరిహద్దు కర్ణాటక సేడం, ఆడికే ముదేల్లి, మైల్వార్ నీళ్లపల్లి గ్రామలకు వెళ్లే రహదారి కంకర పరచిన రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. రోడ్డు మరమ్మతు పనులు 2020 ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రారంభించి నాలుగు సంవత్సరాలు దాటుతున్నా పూర్తి చేయించడంలో పంచాయతీ రాజ్ అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. 2020లో ప్రారంభించిన పనులు ఇప్పటి వరకు పూర్తి కాకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై ప్రాణాలు పోతున్నా పంచాయతీరాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. రహదారి మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని చెన్నారం, పగిడిపల్లి నాగారం పటేల్ చింత తాండ, జుంటుపల్లి గ్రామలకు చెందిన ప్రజా ప్రతినిధులకు,స్థానిక శాసనసభ్యులకు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు మండిపడుతున్నారు. ఈ రహదారి గురించి వికారాబాద్ జడ్పీ చేర్మెన్ సునీతమహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిలు పట్టించుకునే నాథుడే లేడని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రలోనే రెండవ భద్రాదిగా పేరుగాంచిన జుంటుపల్లి సీతారామచంద్రస్వామి దేవాలయం ఏప్రిల్ 17న శ్రీరామ నవమి పురస్కరించుకొని లక్షలాదిగా తరలివస్తున్న భక్త జనాని దృష్టిలో ఉంచుకొని రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి పలుమార్లు వాహనదారులు రైతులు భక్తులు గ్రామస్తులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపు లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి గత ప్రభుత్వం కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు పూర్తి కావడం లేదు. అనంతరం జుంటుపల్లి ప్రాజెక్టు నుండి పంటల కోసం నీళ్లు వదులుతారు దాని దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజు పలు వాహనాలు కాల్వపై నుండి రాకపోకలు సాగుతుంటాయి కల్వర్టు నిర్మించకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందని ప్రజలు వాపోతున్నారు,ఈ రోడ్డుపై ఓ వ్యక్తి దుర్మరణం పాలై అతని కుటుంబం వీధిన పడిందనే సంగతి అధికారులు విస్మరించడం దారుణం.



# నీటి తొట్లను వినియోగంలోకి తెచ్చిన వైనం

- గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి తొట్లను నింపుట
- ప్రజ సమస్యలు దృష్టికి తీసుకురండి.. పరిష్కారం చేస్తా సెక్రటరీ రాజేందర్ రెడ్డి
- చింతపట్లలో మూగజీవాలకు నీటి తొట్లను నింపడంలో స్పందించిన అధికారులకు ధన్యవాదాలు
- సిపిఎం పార్టీ నాయకులు పిరాటి వెంకటయ్య

యాచారం మేజర్ న్యూస్ (మార్చి 27): మండల పరిధిలో చింతపట్లలో వేసవికాలంలో మూగజీవాలకు దాహం తీర్చాలని సిపిఎం నాయకుల పర్యటన.. నీటి తొట్లను వినియోగంలోకి తేవాలని గ్రామపంచాయతీ అధికారులు బుధవారం నాడు వెంటనే స్పందించడం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య ధన్యవాదములు తెలిపారు. అనంతరం సెక్రెటరీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... సూర్య దినపత్రికలో వచ్చిన మూగజీవాల వార్తను. సిపిఎం నాయకుల పర్యటనను చూసి వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉండడం వలన భూగర్భ జలాలను అడుగంటిపోయినాయని... గతంలో నీటి తొట్లను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పరిశీలన చేయగా... వెంటనే మరమ్మత్రం




చేపట్టి నీటి తొట్లను గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నింపడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు తమ దృ్వాఎష్టికి తీసుకొచ్చేయాలని... వాటిని పరిష్కరించే మార్గంలో గ్రామ పంచాయతీ ద్వారా కృఎషి చేస్తామని ఆయన తెలిపారు. పశువులు. గొర్రెలు. మేకలు ఉన్న రైతులు నీటిని సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కందుకూరి దానయ్య. కాయితి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండి ఆలయ హుండికి రూ. 9.03లక్షల ఆదాయం



హుండి లెక్కింపు కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, ఉద్యోగులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 27): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్.స్నేహలతల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ తూర్పు విభాగము ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్ హాజరై పర్యవేక్షించారు. ఈసందర్భంగా గడిచిన 55రోజులకు గాను భక్తుల నుండి అమ్మవారి ఆలయానికి 9లక్షల 3వేల713 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్.స్నేహలతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి భాస్కర్, అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాధారం యాదగిరిగౌడ్, ఆలయ అర్చక, ఉద్యోగులు బి.చంద్రయ్య, బోడియా నాయక్, క్రిష్ణ, రాములు, దేవేందర్, రమాదేవి, శ్రీనివాసులు, పత్య నాయక్, కృష్ణయ్య, చారి, శ్రీను, హర్షవర్ధన్, ఆలయ సిబ్బంది, కెనరా బ్యాంకు సిబ్బంది లక్ష్మి నారాయణ, పొలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య రానివద్దు

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః జిల్లాలో ప్రతి మున్సిపాలిటీ పరిదిలో మరియు గ్రామాలలో త్రాగు నీటి సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెల్లాలని, అధికారులు సమన్వయముతో మంజూరు అయిన ప్రతి పనులు గ్రౌండ్ అయ్యేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం సాయంత్రం మిషన్ బగీరథ, ఇంట్రా ఇఇ, అధికారులు, ఏఇలు ఏంపిడిఓలు, ఏంపిఓ, మున్సిపల్ కమిషనర్‌లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో మంజూరు అయిన వర్క్స్ అన్ని పూర్తి చేయాలన్నారు. మున్సిపాల్టి మరియు గ్రామ పంచాయతి పరిదిలో త్రాగునీటికి సంబంధించిన పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామాలలో ప్రతి ఇంటికి మిషన్ బగీరథ నీటి సరపరా అయ్యేవిదంగా చూడాలన్నారు. బోర్ లు, చేతి పంపు లు రిపేరు చేయాల్సిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రతి రోజు రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్సులో డిపిఓ జయసుధ, మిషన్ బగీరథ , ఏంపిడిఓలు, ఏంపిఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్దం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 27)ః జిల్లాలో దాన్యం కొనుగోలు చేయుటకు కొనుగోలు సెంటర్లు ప్రారంభించడానికి పక్కా ప్రణాళిక సిద్దం చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) లింగ్యా నాయక్ అన్నారు. బుధవారము అదనపు కలెక్టర్ చాంబర్‌లో మిల్లర్‌లు మరియు అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లా లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఐకెపి ఆధ్వర్యంలో 27, పిఎ సి ఎస్ ఆధ్వర్యంలో 61, డిసిఎంఎస్ ఆద్వర్యంలో 27, ఏ ఏం సి ఆద్వర్యంలో 03, ఇతరములు 04, మొత్తం (122) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రబీ 23-2024 సవత్సరం 1,90,350 మెట్రిక్ టన్నుల దాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందన్నారు. అట్టి కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పలిన్స్, గన్నిబ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగు నీరు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. సమావేశంలో పిడిడిఆర్‌డిఏ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగా పాణి, వ్యవసాయ అధికారి గోపాల్, శ్యాం రెడ్డి, జిల్లా సివిల్ సప్లై రాజేశ్వర్, సుగునా బాయి, ప్రసిడెంట్ బాలీశ్వర్ గుప్తా, ప్రసిడెంట్ శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మణికొండలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 27)ః మంచినీటి సరఫరా గురించి మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రతీమాసింగ్ మున్సిపల్ అధికారులు, జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి సరఫరాలలో సమస్యలను గురించి తెలుపుకొని, ఎలాంటిలోటు రాకుండా చూడాలని అధికారులను కొరారు. అనంతరం అధికారులతో కలిసి నాగులమ్మ టెంపుల్ దగ్గర వాటర్ టాంకర్ ఫిలింగ్ స్టేషన్‌ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, డిఈ.దివ్యజ్యోతి, జియం. రవిందర్‌రెడ్డి, డిజిఎం. శ్రీనారాయణ, మేనేజర్ స్ఫూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు బీరువాను అందజేసిన గిరిజన ఐక్యవేదిక కో ఆర్డినేటర్ కొర్ర కృష్ణనాయక్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 27) : ప్రభుత్వ పాఠశాలలో రిజీస్టర్లు బద్రపరచడానికి బిరువా లేదన్న విషయం తెలుసుకొన్న మండల గిరిజన ఐక్య వేదిక కో ఆర్డినేటర్ కొర్ర కృష్ణ పాఠశాలకు బుదవారం బిరువా అందజేశారు. మండల పరిదిలోని హరియానాయాక్ తండా గ్రామపంచాయతీ లక్ష్మి తండాలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సంబదించినటువంటి రికార్డులు, రిజిస్టర్లు భద్రత పరుచుకోవడానికి బీరువాలేకపోవడంతో సమస్యలు ఎదరుక్కోవడం జరుగుతుండటంతో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు స్వామి విజ్ఞప్తి మేరకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తన స్వంత డబ్బులతో గిరిజన ఐక్య వేదిక కో ఆర్డినేటర్ కొర్ర క్రిష్ణ నాయక్ ప్రధాన ఉపాధ్యాయలు స్వామి, మాజీ వార్డు సభ్యులు శంకర్ సమక్షంలో బీరువాను అందించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన ఐక్యవేదిక కో ఆర్డినేటర్ కృష్ణనాయక్ మాట్లాడుతూ గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించండం వల్ల నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడినవారం అవుతామన్నారు. తమ గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

# 2030 నాటికి మానవ మేధస్సుతో సరిపోలే కృత్రిమ మేధస్సు

## గీతం కార్యశాలలో హెదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గత





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి,: రానున్న ఐదారేళ్లలో,బహుశా 2030 నాటికి మానవ మేధస్సుతో కృాఎత్రిమ మేధ (ఏఐ) సరిపోలుతుం దని, ప్రస్తుతం అది మనం నిర్దేశించిన పని చేయడానికే పరిమితమెందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఏఐలో ప్రఖ్యాత నిపుణుడు డాక్టర్ సిబా ఉద్గత అంచనా వేశారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స్లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'కృాఎత్రిమ మేధ,లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ కార్యశాల ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ సాధించడానికి సాధారణ జ్ఞానంతో కూడిన కృాఎత్రిమ మేధ నమూనాలను అభివృాఎద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సమాచార (డేటా) సేకరణలో గోప్యత, భద్రత, న్యాయబద్ధతల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, బాధ్యతాయుత మెన కృాఎత్రిమ మేధ అభివృాఎద్ధి ఆవశ్యకతను ప్రొఫెసర్ ఉద్గత నొక్కి చెప్పారు. కృాఎత్రిమ మేధలో శోధించేవారు,తాము కనుగొన్నది సమాజంపై చూపే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సమస్యను గుర్తించి, దానిని నిర్వహించి, అందుకు తగ్గ పరిష్కారాలను చూపాలని విద్యార్థులను ప్రోత్సహించారు. భారతీయ నిపుణులు సమస్యకు పరిష్కారం కనుగొనడంలో దిట్ట అయినా, దానిని గుర్తించి, నిర్వచించడంలో వెనుకబడినట్టు డాక్టర్ ఉద్గత చెప్పారు. వేగంగా మారుతున్న కృాఎత్రిమ మేధ రంగంలో వునఃనెవుణ్యం పొందం, నెవుణ్యాలను మెరుగుపరచుకోవడం ఆవశ్యకతను జియో ప్లాట్ఫారం ప్రిన్సిపల్ డేసెంటిస్ట్ డాక్టర్ ఆకాంక్ష కునూర్ నొక్కి చెప్పారు. ఈ రంగంలో రాణించాలంటే, పరిశ్రమ భాగస్వామ్యంతో నిరంతర అభ్యాసంతోపాటు ఇతరులతో కలిసి పనిచేయాలని సూచించారు. ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ రాధికా మామిడి, ఆవిష్కరణల సాకారంలో యువత పాత్రను నొక్కి చెప్పారు. భవిష్యత్తు కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. వర్చువల్ సభాధ్యక్షత వహించిన గీతం సెన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృాఎష్ణ మాట్లాడుతూ, గణితం, కృాఎ త్రిమమేధ పరిశోధనలో కొత్త మార్గాలను అన్వేషించాలని, ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాదాపు 150 నుంది పాల్గొన్న ఈ వర్క్ షాప్, కృాఎత్రిమ మేధ, పెద్ద భాషా నమూనాల లో తాజా వురోగతులపై చర్చ, పరస్పర సహకారానికి వేదికగా నిలిచింది. కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ మోతహర్ రెజా, సమన్వయకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కృాఎష్ణ, కుమ్మరి తదితరులు ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# ఫోటో జర్నలిస్టులపై పోలీసుల దాడులను ఖండిస్తున్నాం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఢిల్లీలో ఫోటోజర్నలిస్టుల పై పోలీసుల దాడులను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం దాడులకు బాద్యులైన పోలీసు ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో ఉన్న ఫోటోజర్నలిస్టులపై దాడులు పత్రికా స్వేచ్ఛ పై దాడులే అని తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనుమళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి లు తెలిపారు. రాజకీయ నిరసనలను కవర్ చేయడం రిపోర్టర్లు మరియు ఫోటో జర్నలిస్టుల పని అని, తమ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఢిల్లీ విధుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు చేస్తున్న ప్రజా నిరసనలను ఫోటో జర్నలిస్టులు కవర్ చేస్తుండగా ఢిల్లీ పోలీసులు అకారణంగా వారిపై అత్యంత భయానక రీతిలో క్రూరమైన దాడులు చేసి తీవ్రంగా గాయపరచడం అమానుషం అని దీనిని తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఫోటోజర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల క్రూరమైన దాడులను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం బషీర్ బాగ్, దేశద్ధారక భవన్ వద్ద బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఢిల్లీ పోలీసుల క్రూరత్వం నశించాలి ... జర్నలిస్టులపై దాడులు నివారించాలి... మీడియాపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడులేనని, గాయపడ్డ ఫోటోజర్నలిస్టులకు న్యాయం చేయాలనీ, ఢిల్లీ పోలీసులపై చట్టపరమైన చెర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు, ఫోటోజర్నలిస్టులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా అనుమళ్ల గంగాధర్ మాట్లాడుతూ ... ఢిల్లీ సీనియర్ పోలీసు అధికారులు కొంతమంది ఫోటో జర్నలిస్టులను వారి గొంతుతో పట్టుకుని మరియు ఇతరులను భయంకరమైన పరిణామాలతో బెదిరించడం ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అనుబంధ వర్కింగ్ న్యూస్ కెమెరామెన్స్ అసోసియేషన్ విడుదల చేసిన ఫోటోగ్రాఫ్‌లలో పోలీసుల క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. నిరసనలు తెలిపే చోట చట్టవిరుద్ధమైన మరియు రాజకీయ ప్రేరేపిత పరిమితులను పోలీసులు విధించడం ఏమిటని అయన ప్రశ్నించారు. కె.ఎన్. హరి మాట్లాడుతూ జర్నలిస్టుగా పని చేయడం నేడు దేశంలో ప్రమాదకరంగా మారిందని, పబ్లిక్ డొమైన్‌లో సమాచారాన్ని తీసుకురావడానికి జర్నలిస్టులు తమ జీవితాలను కూడా పణంగా పెడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజాస్వామ్యం బతకాలంటే పాత్రికేయ స్వేచ్ఛను రక్షించడం అత్యంత అవసరం అని, పాలక వర్గాలు ఉదాసీనత వహించకుండా జర్నలిస్టులకు దాడులు లేదా ప్రాణహాని భయం లేకుండా సురక్షితమైన వాతావరణంలో పని చేసి వీలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పోలీసుల దాడిలో ఇండియా టుడే ఫోటోజర్నలిస్టు అరుణ్ ఠాకూర్ మెడపై, గొంతులో గాయాలయ్యాయని, హిందుస్థాన్ ఫోటోజర్నలిస్టు సల్మాన్ అలీ కి మోచేయి విరిగిందని, ఫోటో జర్నలిస్టులపై ఏ రూపంలోనైనా దాడి చేయడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత ఫోటో జర్నలిస్టులకు న్యాయం చేయాలి, దాడులకు పాల్పడ్డ పోలీసుల ఉన్నతాధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి చట్టపరమైన కఠిన చెర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేసారు. ఈ ప్రదర్శనలో సంఘం కోశాధికారి కె. అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు నక్క శ్రీనివాస్, ఎండి. అలీముద్దీన్ నేతలు జి. బాలస్వామి, సయ్యిద్ మజార్, ఈ. జనార్దన్ రెడ్డి, రామకృాఎష్ణ, పిప్పళ్ల వెంకటేష్, సురేష్ రెడ్డి, ఈ. నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం కావాలని అడిగితే అరెస్టులా? చాకలి మహేష్






శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 27) : అగ్రికల్చర్ యూనివర్సిటీ శంఖుస్థాపన అడ్డుకుంటామని రాష్ట్ర ప్రభూత్వం భయపడి మందస్తుగా ఏబీవీపీ నాయకులను విధ్యార్థులను అరస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శంషాబాద్ ఏబీవీపీ కన్వీనర్ చాకలి మహేష్ అన్నారు. విధ్యార్థులపై ప్రభూత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీని బట్టి అర్ధమౌతుందన్నారు. శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్, స్టేట్ కోకన్వీనర్ కోటిప్రదీప్‌ను ముందస్తుగా అరస్టుచేసి ఆర్జీఐ పోలీస్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... జయశంకర్ యూనివర్సిటీ నాశనానికి కాంగ్రెస్ ప్రభూత్వం కంకణం కట్టుకుందన్నారు. అధికారం వచ్చి నెలలు కూడా గడువక ముందే జయశంకర్ యూనివర్సిటీ వివక్షత చూపుతు అక్కడ 100 ఎకరాల భూమిని హైకోర్టు నూతన భవనానికి కేటాయిస్తు జీఓ నెంరు 55ను విడుదలచేసింది కాంగ్రెస్ ప్రభూత్వం. వేరొక చోట భూమి కేటాయించాలని పోరాటం చేస్తున్న ఏబీవీపీ విధ్యార్థులపై అక్రమ అరస్టులు చేస్తున్నారు ఇది సరైంది కాదు జయశంకర్ యూనివర్సాటీ నావనానికి పూనుకున్నారన్నారు. అందరు వ్యతిరేకిస్తున్నా తమకేమి పట్టనట్టు తెలంగాణ ప్రభూత్వం రాత్రికిరాత్రే దొంగచాటుగా యూనివర్సిటీ భూమిని అన్యాక్రాంతం చేసి శంకుస్థాపనకు సిద్దమైయారన్నారు. తెంలంగాణ విధార్దులకు అండగా వుండాల్సిన ప్రభూత్వాలు యూనివర్సిటీలను మింగేస్తున్నారన్నారు. ఇలాంటి నిర్ణయం న్యాయవ్యవస్థను తమ చేతుల్లో పెట్టుకోవడమే అన్నారు. విధ్యార్థి సంఘాలు దీనిపై సమిష్టిగా పోరాడాలన్నారు. ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కుతూ ఇలాంటి నిర్ణయాలు సరికావని దీనిని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుదన్నారు.

# ఇందిరమ్మ పాలన అంటే.... హిందువులపై దాడులా?

## ఖండించిన మామిడిపల్లి బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్27):ఇందిరమ్మపాలన అంటే హిందువులపై దాడులు చేయడమేనా..... అని ప్రశ్నించారు మామిడిపల్లి బీజేపీ నాయకులు పెరమోని నరేష్ యాదవ్,ఎండి నయీమ్ అద్వకేట్,గుర్జని గణేష్ గౌడ్ లు.బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడి పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.ఇందిరమ్మ రాజ్యంలో హిందువులకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మేడ్చల్ జిల్లా చెంగిచెర్ల గ్రామం,పిట్టల బస్తీపై ఆదివారం రాత్రి ముస్లిముల దాడిని ఖండించారు.దాడిలో ఓ గర్భిణికి తీవ్రగాయాలయ్యా యని,మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని పేర్కొన్నారు.నిందితులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దాడి జరుగుతున్నప్పుడు పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారే తప్ప చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.హిందువులపై ఇంత దారుణంగా దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఇలాగే కొనసాగితే రానున్న రోజులలో హిందువులపై దాడులు మరింత జరిగే ప్రమాదం పొంచి ఉందన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని,వారికి వైద్య సదుపాయం కల్పించడంతో పాటు ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు బిజెపి నాయకులు.

# నార్సింగి మున్సిపల్‌లో వారిదే రాజ్యం

- నార్సింగిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు - పట్టించుకోని ఆఫీసర్లు - అధికారులు, ప్రజా ప్రతినిధుల వైఖరిపై మండిపడుతున్న జనం - ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ - నిర్మాణాల వెనుక ప్రజా ప్రతినిధుల వర్గం
- ఒకరిపై ఒకరు మున్సిపల్, హెచ్ఎండీఏ అధికారుల ఆరోపణలు - నోరు మెదపకుండా చోద్యం చూస్తున్న ఆఫీసర్లు
- అధికారులు, ప్రజా ప్రతినిధుల వైఖరి పట్ల మండిపడుతున్న జనం - ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

నార్సింగి మున్సిపాలిటీలో ఓ వర్గం ప్రజా ప్రతినిధుల హవా నడుస్తుంది. వారి కను సన్నల్లోనే పనులు జరుగుతున్నట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. గౌలిదొడ్డి వెళ్లే ప్రాంతంలో పబ్ 111 జీవోలో జోరుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు అడ్డుకునేందుకు అధికారులు అక్కడికి చేరుకోగానే స్థానిక ప్రజా ప్రతినిధులు నుంచి ఫోన్లు చేస్తుండటంతో వెనుతిరుగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 27) : త్రిబుల్ వన్ జీవో పబ్‌లకు అనుమతులు లేకుండానే నిర్మాణాలు పూర్తవుతున్నాయి. దీనిపై అధికారులు కూడా భయపడాల్సిన పరిస్థితి ఉంది. ప్రతికల్లో ఎన్ని కథనాలు వచ్చినా అధికారులు అక్కడికి పోరు. అక్కడ ఓ వర్గం నేతలు ఎంత చెబితే అంత వారిదే అధికారం కావడంతో నార్సింగి మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టడానికి వెనుకాడుతున్నారు. వారి మాట వినకపోతే అంతే అనే ఆరోపణలు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి పండుతున్నా పట్టించుకోవడంలో అధికారులు విఫలం చెందడంపై స్థానికులు మండిపడుతున్నారు.

**నార్సింగి అంటే మక్కువ...**

నగర శివారులో ఉన్న నార్సింగి మున్సిపాలిటీ అంటే అందరికీ మక్కువ ఎక్కువ. అక్కడ చేపట్టే నిర్మాణాలకు కోట్ల రూపాయల ధరలు పలుకుతున్నాయి. ఈ క్రమంలో ఈ మున్సిపాలిటీలో పరిధిలోని గౌలిదొడ్డి వెళ్లే ప్రాంతంలో 111 జీవోలో అక్రమ నిర్మాణాల జోరు మాత్రం కొనసాగుతుంది. ఈ నిర్మాణాలపై నార్సింగి మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఎందుకంటే అధికారులు వెళ్లి నిర్మాణ పనులు ఆపివేస్తే స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి ఫోన్లు రావడంతో వారు అక్కడికి వెళ్లాలంటేనే జంకుతున్నారు. నిర్మాణదారులకు స్థానిక ప్రజా ప్రతినిధులు వెన్ను దన్నుగా నిలుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాల వెనుక నార్సింగి మున్సిపల్‌కు చెందిన ఓ ప్రజా ప్రతినిధి ఉండి అన్ని తానై సహకరిస్తున్నారని ప్రజలు బాహటంగానే విమర్శిస్తున్నారు. 111 జీవో పేరుకే అనేచందంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. మున్సిపల్‌లో జరుగుతున్న నిర్మాణాలపై హెచ్ఎండీఏ అధికారులు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇవ్వాలని, ఇవ్వాలే అంటూ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాల పట్ల అధికారుల మౌనమేలా..?**

నార్సింగి మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల గురించి అధికారులు తెలిసి మౌనంగా ఉంటున్నారా, లేక తెలియక వదిలేస్తున్నారా తెలియడం లేదని స్థానికులు పేర్కొంటన్నారు. తీసుకునే అనుమతులకు చేపట్టే నిర్మాణాలకు ఎక్కడ పొంత న ఉండటం లేదని వారు మండిపడుతున్నారు. నోటీసులు ఇవ్వాలన్నా, చర్యలు తీసుకోవాలన్నా అధికారులు పూర్తిగా జంకుతున్నారని విమర్శిస్తున్నారు.

**ప్రజా ప్రతినిధులు అండదండలతోనే...?**



నార్సింగి మున్సిపాలిటీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాల్లో అధికారులు ఎంత భభూగం పాత్ర వహిస్తున్నారో అంతకు మించి పాత్రను ప్రజా ప్రతినిధులు వహిస్తున్నారనేది అంతర్గతంగా వినిపిస్తున్న వాదన. నిర్మాణాలను గుర్తించి వెంటనే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టకుండా ఓ పక్క అధికారులు, మరో పక్క ప్రజా ప్రతినిధులు అందరూ కుమ్మక్కై అక్రమ నిర్మాణాలకు సహకరించుకుంటున్నారనే పరిస్థితి కనిపిస్తుందని పలువురు తెలుపుతున్నారు. ఈ మధ్యకాలంలో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని క్యాసిటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు.

## మద్యం మత్తులో బావిలో పడి వ్యక్తి మృతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 27): మద్యం మత్తులో బావిలో పడి మృతి చెందిన ఘటన కందుకూరు మండలం లేమూర్‌లో చోటు చేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శైలద దుర్గారావు ( 54) మంగళవారం లేమూర్ సమీపంలోలక్ష్మాపురం ఫార్మ్ హౌజ్‌లో పని ముగించుకుని ట్రాక్టర్ దావత్‌లో మద్యం సేవించిన దార్గారావు బావిలో ఈత కొట్టడానికి వెళ్ళి అకస్మాతుగా ఊపిరి ఆడక మునిగి చనిపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ శ్రవణ్ తెలిపారు.

## వృద్ధుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్27):వృద్ధుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ న్యూ టౌన్ ఏరియా కి చెందిన ప్రైవేట్ ఉద్యోగి ధ్యాప సాయి కృష్ణ రెడ్డి, తండ్రి ధ్యాప మల్లారెడ్డి 56 సంవత్సరాలు రైతు. అతను జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగర కలంలో భూమికి సంబంధించిన విషయంలో పనిచేస్తున్నాడు. ఈనెల 19న మంగళవారం 11:30 గంటల సమయంలో తుక్కుగూడ లోని తన స్నేహితుడు నివాసంలో కందాడ మల్లేష్ అనే వ్యక్తి ఇంట్లో బైక్ ని పార్క్ చేసి ఘట్కేసర్ కి వెళ్లాడు.ఈ విషయంపై ద్యాప సాయి కృష్ణారెడ్డి తన తండ్రికి ఫోన్ చేయగా అతని తండ్రి స్నేహితుడు, అతని తండ్రి పని మీద రాజమండ్రి వెళ్ళినట్టు చెప్పాడు.మరుసటి రోజు అతని తండ్రి ఫోన్ స్విచ్ ఆఫ్ చూపడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో,బంధువుల వద్ద అతని గురించి వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇద్దరు కుమారులతో సహా తల్లి అదృశ్యం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 27): ఇద్దరు కుమా రులతో సహా తల్లి అదృశ్యమైన సంఘ టన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.మహారాష్ట్ర నాందేడ్ కు చెందిన షేక్ యూనుస్ 6సంవత్సరాల క్రితం అతని కుటుంబ సభ్యులతో సహా మహారాష్ట్రలోని నాందేడ్ నుండి బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి,జల్ పల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారు.రోజు ఉదయం 8 గంటలకు ఆటో నడపడానికి వెళ్లి సాయంత్రం 8గంటలకు ఇంటికి వచ్చేవాడు.అతని భార్య హీన ఫాతిమా 30 సంవత్సరాలు,అతని కుమారులు ఆర్మాన్ 10సంవత్సరాలు, సాజిద్ 8 సంవత్సరాల వయస్సు.ఈనెల 25న ఉదయం 6 గంటలకు మామూలుగా అతను ఆటో నడపడానికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి తన ఇంట్లో అతని భార్య, కుమారులు ఇంట్లో కనిపించలేదు.షేక్ యూనుస్ ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో,బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు.అయితే జల్ పల్లి గేట్ సమీపంలో ఉండే ఇస్మాయిల్ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ, పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తలకొండపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా బోళ్ల యాదగిరి





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 27) : గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను బుదవారం ఎన్నికల అధికారి వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. తలకొండపల్లి గ్రామ మత్స్యకార పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా బోల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా నూకం శ్రీరాములు, సెక్రటరీ ఈసరి బాలకృష్ణ, డైరెక్టర్స్ శ్రీరాములు, హరీష్, శ్రీనివాసులు, కృష్ణయ్య, నాగరాజు, శంకర్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు బోళ్ళ యాదగిరి మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, సంఘం అభివృద్ధికి తన శక్తి మేరకు పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బాలయ్య, నర్సింహ, శ్రీకాంత్, యాదయ్య, గట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికోసం విరాళం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 27): పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికోసం శేషయ్యనగర్ ఫౌల్ట్రీ కాంప్లెక్స్‌వాసులు భారీ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమక్షంలో ఆలయ ప్రగతికోసం రూ.1.20లక్షలను ప్రముఖ పారిశ్రామికవేత్త పాతూరి వెంకట్రావు విరాళంగా అందజేశారు. ఆలయాన్ని ఆయా రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు విరాళం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మన్నయ్య, పాతూరి రఘుపతి, వేణుగోపాల్, గంధం శేఖర్, రాయల శంకర్, పలబట్ల బాల్‌రాజ్, సాయికృష్ణ, ఒగ్గు కిషోర్, సూరిశెట్టి నర్సింహులు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.